GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

## కడెంకు తగ్గిన వరద ప్రవాహం

- తెరిచిన గేటు మూసివేత



**టీ మీడియా,జూలై 11,కడెం :**
జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టుకు వరదనీటి రాక కొనసాగుతుంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 693.500 అడుగులు (4.699టీఎంసీల) వద్ద ఉంది. గురువారం రాత్రి భారీగా వరద వచ్చి చేరడంతో అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గేటు నంబర్ 9 ఎత్తి 4,346 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేశారు. శుక్రవారం ఉదయం వరకు ఇన్‌ఫ్లో 1,581 తగ్గడంతో వరదగేటును మూసినట్లు ఈఈ విఠల్ తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్టులోకి మరింత ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం ఉన్నందున వరదగేట్లను ఎత్తే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

సంపుటి : 7 | సంచిక : 363 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 12.07.2025 | పేజీలు : 3

## "రియల్ "మార్కెట్‌లో
# 5 లక్షల ఇళ్లు
## అత్యధికంగా ముంబయిలోనే



### హైదరాబాద్‌లో అర లక్షకు పైగా

**టీ మీడియా,జూలై 11,ఢిల్లీ బ్యూరో :**
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో యాభైవేలకు పైగా ఇళ్లు విక్రయానికి ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నవి, నిర్మాణం మొత్తం పూర్తై అమ్మకం కానివన్నీ కలిపి(ఇన్వెంటరీ) 54,458 యూనిట్లుగా ఉన్నట్లు ప్రముఖ నైట్ ఫ్రాంక్ ఇండియా 2025 అర్ధ వార్షిక నివేదికలో వెల్లడించింది. గత ఏడాదితో పోలిస్తే ఇన్వెంటరీ 11 శాతం పెరిగిందని ఆ సంస్థ పేర్కొంది. వీటి విక్రయానికి దాదాపుగా ఆరు త్రైమాసికాల సమయం పడుతుందని వెల్లడించింది.

**దేశంలో మొత్తం 5 లక్షలకు పైగా**

దేశవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా అమ్ముడుపోని ఆవాసాల నిర్మాణాలు ఉండగా అందులో అత్యధికంగా 1.6 లక్షలకు పైగా ఆర్థిక రాజధాని ముంబయిలోనే ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ నగరంలో ఇన్వెంటరీ తగ్గింది. దేశ రాజధాని దిల్లీలోనూ లక్ష వరకు ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్ ఒక్కో నగరంలో అర లక్షకుపైగా గృహాలు ఈ జాబితాలో ఉన్నాయి.



**ముంబయిలో 6.9 త్రైమాసికాలు**

రియల్ ఎస్టేట్ రంగంలో చూస్తే పూర్తి అయిన ఇళ్ల అమ్మకానికి దిల్లీలో కాస్తా ఎక్కువ రోజులు పడుతోంది. 7.4 త్రైమాసికాలు అంటే దాదాపుగా రెండేళ్లకు పైగా పడుతోంది. గుజరాత్?లోని అహ్మదాబాద్‌లోనూ ఇదే పరిస్థితి. ముంబయి నగరంలో 6.9 త్రైమాసికాలు పడితుండగా, హైదరాబాద్‌లో మాత్రం 5.9 త్రైమాసికాలు, అంటే సరిగ్గా ఏడాదిన్నర సమయం పడుతోందని నైట్ ఫ్రాంక్? ఇండియా సంస్థ నివేదికలో పేర్కొంది. బెంగళూరు, చెన్నైలో ఏడాదికి అటుఇటుగా విక్రయిస్తున్నట్లు తెలిపింది.

**ఏ ధరల్లో వేగంగా..**

దేశవ్యాప్తంగా రియల్ రంగం పోకడలను గమనిస్తే రూ. 5 నుంచి 10 కోట్ల మధ్య ఇళ్ల విక్రయానికి అత్యల్పంగా 3.2 త్రైమాసికాలు, రూ.2-5 కోట్ల విలువ చేసే ఇళ్ల అమ్మకానికి 3.9 త్రైమాసికాల సమయం పడుతోందని నివేదిక వెల్లడించింది.రూ.50 లక్షల లోపు ఇళ్ల విక్రయానికి అత్యధికంగా 8.4 త్రైమాసికాలు, రూ.50లక్షల నుంచి కోటి రూపాయలు పలికే గృహాల కు 5.1 త్రైమాసికాలు సమయం పడుతున్నట్లు తెలిపింది.

**దేశవ్యాప్తంగా ఇదీ లెక్క...**

ముంబయి1,64,994,దిల్లీ 1,05,090 , బెంగళూరు 61,030, హైదరాబాద్ 54,458, పుణె 48,646, అహ్మదాబాద్ 34,306, కోల్‌కతా20,338, చెన్నై17,415. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఓ కొత్త ప్రాజెక్ట్ ప్రారంభం రోజే రూ.వెయ్యికోట్ల విలువైన విక్రయాలు చేసినట్లు ఇటీవల ఒక సంస్థ ప్రకటించింది. శంషాబాద్ సమీపంలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనంలో ప్రారంభోత్సవం సందర్భం గానే 330 యూనిట్లకు దాదాపు సగం విక్రయించినట్లు నిర్వాహకులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఒక విల్లా ప్రాజెక్టులో తొలిరోజే 50 బుకింగ్స్‌కు కొనుగోలుదారులు చాలా ఆసక్తి చూపారని మరో బిల్డర్ పేర్కొన్నారు. ఇవన్నీ పరిశీలిస్తే నగరంలో రియల్ రంగం మెల్లగా పుంజుకుంటోందనే విషయం తెలుస్తోంది. రానున్న రోజుల్లో మరింత జోరుగా విక్రయాలు జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

## మంత్రి ఇంట్లో నోట్ల కట్టలు

### అవి దుస్తులు అని మినిస్టర్ కవరింగ్



**టీ మీడియా, జులై 11,ముంబై బ్యూరో:**
మహారాష్ట్రలో ఓ మంత్రి ఇంట్లో నోట్ల కట్టలు లభించడం కలకలం సృష్టించింది. ఆ మంత్రి ఒకవైపు బెడ్ మీద కూర్చొని విశ్రాంతి తీసుకుంటుంగా, మరొపక్క ఓ బ్యాగ్ కనిపించింది. అయితే, అందులో కరెన్సీ నోట్లు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు శుక్రవారం సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంతకీ ఆ మంత్రి ఎవరు? అసలు ఏం జరిగిందంటే?మహారాష్ట్రలో అధికార కూటమిలో భాగమైన శివసేన పార్టీ నేత మంత్రి సంజయ్ శిర్సాట్ చిక్కుల్లో పడ్డారు. 2019 నుంచి 2024 మధ్యలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తనకు ఆదాయపన్ను శాఖ నోటీసులు అందాయని గురువారమే మంత్రి సంజయ్? శిర్సాట్ చెప్పారు. అంతలోనే ఒక వీడియో వెలుగులోకి వచ్చింది. దీనిని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం నేత సంజయ్ రౌత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. ఇందులో తన ఇంట్లో ప్రైవేట్ రూమ్‌లో కూర్చొని శిర్సాట్ పొగ పీల్చుతూ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించారు. ఆయన పక్కనే ఓ బ్యాగ్ కనిపించగా, అందులో నోట్ల కట్టలు ఉన్నాయని ఆరోపించారు. "ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను చూస్తుంటే జాలి కలుగుతుంది. ఆయన పేరు గాల్లో కలిసిపోతుంటే ఇంకెన్నిసార్లు చూస్తూ ఉండిపోతారు? నిస్సహాయతకు మరోపేరు ఫడణవీస్" అని తన పోస్టులో రౌత్ వ్యంగ్యంగా రాసుకొచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్? షా సైతం ఈ అంశంపై దృష్టిపెట్టాలని చెప్పారు.

**అది దుస్తుల బ్యాగ్ అని చెప్పిన మంత్రి**

మరోవైపు ఈ వీడియో క్లిప్ వైరల్?గా మారడంపై మంత్రి శిర్సాట్ స్పందించారు. "ఆ వీడియోలో కనిపించింది మా ఇల్లే. అందులో నేను బెడ్‌రూంలో కూర్చున్నట్లుగా ఉంది. నా పెంపుడు కుక్క, బ్యాగ్ కూడా వీడియోలో కనిపించాయి. నేను కూర్చున్న తీరుచూస్తే ప్రయాణం ముగించుకొని వచ్చి, సేదతీరుతున్నానని ఎవరికైనా అర్థం అవుతుంది. మీరన్నట్టుగా అది డబ్బుల బ్యాగ్ అయితే నాకు ఇంట్లో బీరువాలకు కొదవా? దుస్తుల బ్యాగ్‌లో వారికి నోట్లు కనిపిస్తున్నాయి. ఇలాంటి ప్రచారం వల్ల నా పొలిటికల్ కెరీర్?పై ఎలాంటి ప్రభావం పడదు" అని వస్తున్న విమర్శలను మంత్రి శిర్సాట్? తోసిపుచ్చారు.మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నాయకత్వంలోని శివసేనకు చెందిన సంజయ్? శిర్సాట్, ఔరంగాబాద్ (వెస్ట్) నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ప్రస్తుతం సామాజికన్యాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్నారు. తనకు ఆదాయపన్ను విభాగం నుంచి నోటీసులు అందాయని ధ్రువీకరిస్తూ గురువారమే ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై కొందరు ఫిర్యాదు చేయడంతో నోటీసులు అందాయని చెప్పారు. వాటికి తగిన వివరణ ఇస్తానని, తానే తప్పు చేయలేదని వెల్లడించారు. అంతలోనే ఈ వీడియో వెలుగులోకి వచ్చింది.మరోవైపు తన పార్టీకి చెందిన నేతకు ఐటీ నోటీసులు అందిన సమయంలోనే ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే దిల్లీ పర్యటనకు వెళ్లారు. అయితే ఇది ముందుగా ఖరారు కాలేదని తెలుస్తోంది. దిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారని వార్తలు వచ్చాయి.

## రామచంద్రావుకి బిజెపి
# అధ్యక్ష పదవా..?

- అభ్యంతరం వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం భట్టి
- రోహిత్ వేముల ఆత్మహత్యకు ఆయనే బాధ్యుడు

**టి మీడియా, జులై 11, ఢిల్లీబ్యూరో:**
తెలంగాణ బిజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య ( కు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బిజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బిజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బిజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భట్టి.రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బిజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు.దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు




ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు.

## విలాసాలకే రూ.35 కోట్లు

- అద్విక ట్రేడింగ్ కంపెనీ కేసులో కొత్తకోణాలు
- డిపాజిటర్ల సొమ్ముతో సంస్థ ఎండీ ఆదిత్య జల్సాలు



**టి మీడియా, జులై 11,విజయవాడ :**
ఒకవైపు విలాసాల కోసం విచ్చలవిడిగా ఖర్చులు చేయడం మరోవైపు ట్రేడింగ్‌ను నిలిపివేయడమే అద్విక ట్రేడింగ్ కంపెనీని ఆర్థికంగా దివాలా తీసేలా చేసింది. కంపెనీ వార్షికోత్సవాలు, పుట్టినరోజు వేడుకలు ఇలా సందర్భం ఏదైనా ఆదిత్య స్థాయికి మించి రూ. కోట్లలో ఖర్చు చేయడంతో అదుపు తప్పింది. దర్యాప్తులో పోలీసులు దుబారా ఖర్చుల లెక్కలు తీస్తున్నారు. దాదాపు రూ.35 కోట్ల మేర విచ్చలవిడిగా ఖర్చులు చేసినట్లు భావిస్తున్నారు. డిపాజిటర్ల దృష్టిని ఆకర్షించేందుకు డబ్బును మంచినీళ్లలా ఖర్చు చేశాడు.

**దుబాయ్‌లో 6 కంపెనీలు**

దుబాయ్‌లో ఫారెక్స్ ట్రేడింగ్ కోసం ఆదిత్య 6 కంపెనీలను రిజిస్టర్ చేశాడు. వీటి ప్రారంభోత్సవాన్ని రూ.2 కోట్లతో ఘనంగా నిర్వహించాడు. అక్కడ వ్యాపారం అంటూ ప్రచారంతో ఊదరగొట్టాడు. ముఖ్యమైన ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులను తీసుకెళ్లి హడావుడి చేశాడు. వారికి ఖరీదైన బహుమతులు ఇచ్చాడు. దీని కోసం రూ.6 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.

**స్టార్ హొటల్‌లో సూట్‌రూమ్**

విజయవాడలోని ప్రముఖ స్టార్ హొటల్‌లో ఓ సూట్ రూమ్‌ను ఏడాదిన్నర పాటు తనకిందే ఉంచుకున్నాడు. ప్రతి నెలా దీనికి రూ.3 లక్షలు చెల్లించేవాడు. బందరు రోడ్డులోని మరో ప్రముఖ హొటల్‌కూ తరచూ వెళ్లేవాడని దానికి కూడా పెద్దమొత్తంలో చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. కంపెనీకి సలహాదారుగా నియమించుకున్న నాగలక్ష్మి అనే మహిళ గవ్వలు వేసి ఏఏ షేర్లలో పెట్టుబడి పెట్టాలో సలహా ఇచ్చేవారని సమాచారం. ఈమె భర్త బాలకృష్ణకు అద్విక ట్రేడింగ్‌ను ప్రమోట్ చేసేందుకు రూ.కోట్లలో చెల్లించినట్లు గుర్తించారు. తద్వారా కంపెనీ డిపాజిట్లను ఈ ఏడాది చివరికి రూ.500 కోట్లకు తీసుకెళ్లాలని ఆదిత్య లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిసింది. 11 మంది డైరెక్టర్లకు ఒకచోట విల్లాలు నిర్మించి ఇచ్చేందుకు నిందితుడు ప్రణాళికలు వేసుకున్నాడు. ఇందుకోసం ఓ రియల్టర్‌తో వెంచర్ వేయించి రూ.2 కోట్లు చెల్లించాడు. అంతలో బోర్డు తిప్పేయడంతో ఇది ముందుకు వెళ్లలేదు.

**ఏజెంట్లకే ఎక్కువ సొమ్ము**

ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడంతో ఎవరు ఎంత కమీషన్, వడ్డీ తీసుకుంటున్నారో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీనిని అవకాశంగా తీసుకుని పలువురు ఏజెంట్లు వారికి రావాల్సిన కమీషన్ కంటే ఎక్కువ తీసుకున్నారు. ఇవన్నీ బ్యాంకు ఖాతాల పరిశీలనలో వెలుగులోకి వస్తున్నాయి. అసలు డిపాజిటర్ల కంటే వీరే ఎక్కువగా లాగేశారు. గుంటూరుకు చెందిన ఓ ఏజెంట్ డిపాజిటర్ల నుంచి రూ.4 కోట్ల వరకు సేకరించాడు. అయితే దీనికి రెట్టింపు సొమ్ము రాబట్టుకున్నట్లు తెలిసింది.ఆదిత్యను బెదిరించి మరో రూ.1.50 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. ఏజెంట్ల ఖాతాలు, వసూలు చేసిన డిపాజిట్లు, తీసుకున్న కమీషన్ వివరాలను పోలీసులు తీసుకున్నారు. ఇంకా ఐదుగురు లెక్కలు చూపడానికి రాలేదు. వారంతా అజ్ఞాతంలో ఉన్నట్లు అనుకుంటున్నారు. వీరిని కేసులో ఆదిత్యతో పాటు నిందితులుగా చేర్చనున్నట్లు తెలిసింది. లెక్కలు చూపిన వారిని సాక్షులుగా పరిగణించనున్నట్లు సమాచారం.

### రాజాసింగ్ రాజీనామాకు...
## బీజేపీ అధిష్టానం ఆమోదం



**టి మీడియా, జులై 11, హైదరాబాద్ బ్యూరో:**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ అధిష్టానం ఆమోదించింది. ఇటీవల జరిగినరాష్ట్ర అధ్యక్ష ఎంపికపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. జూన్ 30న తన రాజీనామా లేఖను అధిష్టానానికి పంపారు రాజాసింగ్. మరోవైపు, బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని గతంలోనే రాజాసింగ్ ప్రకటించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై గతంలో రాజాసింగ్ అనేక ఆరోపణలు చేశారు. తాజాగా రాజాసింగ్ రాజీనామాను పార్టీ ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. స్పందించి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# దేవరకద్రలో పర్యటించిన కలెక్టర్

**టీ మీడియా ,జులై 11 ,దేవరకద్ర:**

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ పాఠశాల,పి హెచ్.సి.,కె.జి.బి.వి ని,ఇందిరమ్మ ఇంటినితనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు,గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి లో ఓ .పి.రిజిస్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు 60 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు.ప్రతి నెల పి.హెచ్.సి లో నిర్వహించే ప్రసవాల గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని ప్రశ్నించగా మందుల కొరత లేదని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. అనంతరం దేవరకద్ర మున్సిపాలిటీ 5, 11 వార్డులలో కలెక్టర్ "డ్రైడే" కార్యక్రమంలో పాల్గొన్నారు .కలెక్టర్ వార్డులలో నివాసం ఉన్న ప్రజలకు డ్రై డే పాటించాలనిప్రతి ఒక్కరు తమ ఇంటిని,ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల ద్వారా వ్యాధులు నివారించవచ్చని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త వేయ వద్దని,నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. దేవరకద్ర మండలం మినుగోనిపల్లి శివార్లో ప్రభుత్వ స్థలం పరిశీలించారు .అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం పరిశీలించారు.పాఠశాల తరగతి గది,సౌకర్యాలు పరిశీలించారు పాఠశాల లో క్లాస్ రూం ఒకటే ఉందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్నసౌకర్యాలు పై తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చర్యలుతీసుకోవాలన్నారు.దేవరకద్ర మండలం వినుగొనిపల్లి లో జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారు విజయతో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు.466 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారురాలు కలెక్టర్ కు తెలిపారు.లబ్దిదారురాలు విజయ తో పాటుఇందిరమ్మ ఇంటిని, లోపల వంట గదిని పరిశీలించి మీ ఇల్లు చాలా బాగుందని కలెక్టర్ అన్నారు.ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా అని ప్రశ్నిస్తే ఇప్పటివరకు నాలుగు లక్షల వచ్చాయి ఇల్లు మొత్తం కంప్లీట్ కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడగాలా 6 లక్షలు అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు జిల్లాలో మొదట గా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిందని,ఎలా ఉందని విజయను కలెక్టర్ అడిగితే చాలా ఆనందంగా ఉంది మేడంఒకప్పుడు నేను గుడిసెలో ఉండేవారం, ఇప్పుడు స్వంతగా ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న ఇందిరమ్మసొంత ఇంటిలో ఉన్నాను మాటల్లో చెప్పలేని ఆనందం విజయ వ్యక్తం చేశారు 'ప్రభుత్వం నుండి ఇంకా బిల్లులు రావాలా అని అడిగింది, ఇంటి నిర్మాణం పూర్తి చేసిన తర్వాత బిల్లు ఒకటి రావాలి అని చెప్పింది అధికారులు యాప్ లో అప్ లోడ్ చేసినట్లు,బిల్లు వస్తుంది అని తెలిపారు. తరువాత దేవరకద్ర మండలంలో కె.జి.బి. వి తనిఖీ చేశారు ఎనిమిదవ తరగతి గది కి వెళ్లి విద్యార్థినులతో బోధన పాఠశాలలో మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై మాట్లాడారు. స్టోర్ రూమ్, వంట గదిని, మధ్యాహ్న భోజనం ఆహారం ను పరిశీలించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి అని సూచించారు.కార్యక్రమం లో తహశీల్దార్, మండల అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యాన పంటలుదిశగా ప్రోత్సహించాలి

- డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ టి. శేఖర్

**టీ మీడియా,జూలై 11, పెద్దపల్లి బ్యూరో :**



ఉద్యాన శాఖ పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటలు,ఆయిల్ పామ్ పంటను సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నుండి జిల్లా ప్రత్యేక అధికారి టి.శేఖర్ డి డి ఎచ్ పెద్దపల్లి జిల్లాలో రెండవ రోజు పర్యటన లో భాగంగా మంథని నియోజకవర్గంలోని కమాన్పూర్,ముత్తారం మండలంలో గుండారము, అడవి శ్రీరాంపూర్, ముత్తారం, ఓడేడు,గ్రామాలలో ఉద్యాన పంటలైన టమాట, వంకాయ,బెండ, తీగజాతి కూరగాయలైన సొరకాయ,బీరకాయ, ఆయిల్ పామ్ పంటలను క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది.ఆయిల్ పామ్ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేయాలని, ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది.ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయలు,పూల తోటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించడం జరిగింది.అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మూడు సంవత్సరాల కిందట నాటిన కళ్యాణపు రాయమల్లు,నంసాని సమ్మయ్య ఆయిల్ పామ్ తోటలు గెలలు కోతకి రావడం జరిగింది.కావున తోటలను కూడా పరిశీలించడం జరిగిందిగా జిల్లా ఉద్యాన మరి పట్టు పరిశ్రమ శాఖ అధికారి సి. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసినందుకు గాను ఎకరం కి 4200 రూపాయలు అంతర పంటలకి రాయితీ కల్పించడం జరుగుతుంది. రైతులు అందరూ ఈ వానాకాలంలో ఆయిల్ పాం పంటను సాగు చేయాలని, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఏ.జ్యోతి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్,అనిల్,రైతులు రాజేశ్వరరావు, సమ్మయ్య,దేవేందర్,తదితరులు పాల్గొనడం జరిగింది.



## 20 లక్షల నిధులతో హై స్కూల్ లో మౌలిక వసతులు

**టి మీడియా .జులై 11. ఆత్మకూరు:**

దేవరకద్ర నియోజక వర్గం చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో 20 లక్షల నిధులతో చేపట్టిన పాఠశాల మౌలిక వసతులు, డ్యూయల్ డెస్క్ లు, సైన్సు, కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్?కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు.

## టీ మీడియా కథనానికి స్పందన

- పిచ్చి మొక్కలు తొలగించిన విద్యుత్ అధికారులు

**టీ మీడియా, జులై 11, ఎండపల్లి :**



ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ కంచె అనే టీమీడియా కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఎండపల్లి మండల కేంద్రంలోని చౌరాస్తాలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కంచె విషయంలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారి ఎ ఇ బండి సమ్మయ్య వెంటనే స్పందించి కంచె చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు,తీగలను తొలగించారు.ఈ కార్యక్రమంలో విధ్యుత్ అధికారులు లైన్ మెన్ బండి రమేష్, మంతెన శ్రీకాంత్ పాల్గొన్నారు. దీనితో స్థానికులు టీమీడియా పాత్రికేయుడు ప్రభాకర్ కు అభినందనలు తెలిపారు.

## ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం

- డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి

**టీ మీడియా,జూలై 11 గోదావరిఖని :**



వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం అన్ని డివిజన్ లలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.వివిధ చోట్ల పర్యటించి పూల కుండీలలో,కూలర్ లలో, పాత టైర్లలో,డ్రమ్ములలో చాలా కాలంగా నిలువ ఉన్న నీటిని పార బోయించడంతో పాటు దోమలు పెరగకుండా, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు.దోమల నిర్మూలన కొరకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ప్రశాంత్ నగర్ ప్రజా మరుగు దొడ్డిలో సౌకర్యాలను పరిశీలించారు.ఆవరణ శుభ్రం చేయించారు.సిబ్బందిచే పి.కె రామయ్య కాలనీ,ఖాజీపల్లి,అల్లూరు తదితర ప్రాంతాల్లో రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి చెట్లు,పొదలు తొలగించారు.ఫైవ్ ఇంక్ లైన్ ఏరియా వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్, కుమార స్వామి,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్,వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విప్లవానికి నాంది బిసి రిజర్వేషన్లు

- యంఏ ఖాదర్ పాష

**టీ మీడియా, జులై11, వనపర్తి బ్యూరో :**



ఎన్నో ఉద్యమాల తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినేషన్ తెలంగాణ జన సమితి పార్టీ స్వాగతిస్తూ శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో యం ఏ ఖాదర్ పాష జన సమితి జిల్లా అధ్యక్షులు వారి నివాసంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో తం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి పార్టీ కోరుతుంది.వెంకటేష్, అనిల్యసోఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జికి సన్మానం

**టీ మీడియా, జులై 11, వనపర్తి బ్యూరో :**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుసుమ్ కుమార్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా ఘన స్వాగతం పలికిన వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ నాయకులు బి శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర , అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , కె శివ , సూర్యవంశం శివ , నరేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**టీ మీడియా,జూలై 11, గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని,మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్ గా చేయాలని అన్నారు.ప్రతి డివిజన్ పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలని, అవసరమైన ఫాగ్గింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలని, దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని,బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఊర్వసి టాకీస్ సమీపంలోని డ్రైయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.అడ్డగుంట పల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రైయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి,వాన కాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని,శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్లు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి,వసతి గృహం లో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన,నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి,ఎస్ఈ.శివానంద్,ఈ.ఈ రామన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రులకు మనవి

జర్నలిస్ట్ హెల్త్ కార్డులు పని చేసే విధంగా చూడాలని, అప్‌డేట్ హెల్త్ కార్డులు డౌన్లోడ్ కు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం కలెక్టర్‌కి ప్రజావాణిలో సోమవారం దరఖాస్తు ఇవ్వాలనుకొన్నాను. సమస్య పరిష్కారం కాకపోతే ఆ తరువాత సోమవారం కార్యాచరణ (దీక్ష ఖమ్మం నుండి హైదరాబాద్ సచివాలయం కు పాదయాత్ర లాంటివి) కల్సి వచ్చే మిత్రులు ఉంటే వ్యక్తిగతంగా గ్రూప్‌లో తెలుపగలరు. సంఘాలు, మీడియాతో సంబంధం లేని కార్యక్రమం గమనించగలరు.

ఇట్లు
శనగపాటి మురళీ కృష్ణ,
ఇండి పెండెంట్ జర్నలిస్ట్
టి మీడియా కుటుంబం
సెల్ :8919710365



## స్థానిక ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- జెట్టి కుసుమ కుమార్

**టీ మీడియా, జులై 11, వనపర్తి బ్యూరో :**

వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్లో భిన్న అభిప్రాయాలే తప్ప భేదభిప్రాయాలు లేవు. గంగానది ఎంత పవిత్రమైనదో కాంగ్రెస్ అంత పవిత్రమైనది.వనపర్తి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కాంగ్రెస్అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్గనైజేషన్ ఇంచార్జ్ జెట్టి కుసుమ కుమార్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య , టీపిసిసి ప్రధాన కార్యదర్శిలు నందిమల్ల యాదయ్య, సంధ్యారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పాహీం పాల్గొనడం జరిగింది. జెట్టి కుసుమకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పార్టీ సంస్థగత నిర్మాణం కోసం ఈ జిల్లాకు ఇన్చార్జిగా టీపీసీసీ అధ్యక్షులు నియమించారని అన్నారు.గంగానది ఎంత పవిత్రమైనదో కాంగ్రెస్ పార్టీ కూడా అంత పవిత్రమైనదని అన్నారునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో భిన్న అభిప్రాయాలే తప్ప భేదభిప్రాయాలు లేవు అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుంచి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగురుతుంది అని ధీమ వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ కొండేటి మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నత పదవులు వస్తాయని అన్నారు.నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తే పదవులు కచ్చితంగా వరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రసాద్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, కిరణ్ కుమార్, టౌన్ అధ్యక్షుడుచీర్ల చందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షుడు కోట్ల రవి, కదిరే రాములు యాదవ్ , పురుషోత్తం జానకి రాముడు, ధనలక్ష్మి, శ్రీలత రెడ్డి, పెంటన్న యాదవ్, నారాయణ, విజయవర్ధన్ రెడ్డి, పర్వతాలు, గడ్డం వినోద్ ,గట్టు రాజు.వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.




## ద100 మూవీ సంబరాలు...

**టీ మీడియా,జులై 11గోదావరిఖని :**

గోదావరిఖనిలో న్యూ అశోక్ థియేటర్లో శుక్రవారం రామగుండం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి గోదావరిఖని సింగరేణి ముద్దుబిడ్డ ఆర్ కె సాగర్ నటించిన ద100 మూవీ రిలీజ్ సందర్భంగా హీరో ఆర్ కె సాగర్ తల్లితండ్రుల తో,కేక్ కట్ చేసి,టపాసులు కాల్చి ఆర్ కె సాగర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడికరీంనగర్జిల్లా కార్య నిర్వాక కార్యదర్శి మంథని శ్రావణ్మాట్లాడరు. ఎమ్ముర్లరంజిత్, శెట్టిరాజశేఖర్, అశ్విత్గౌడ్, వీరమహిళ నాయకులు అమృతవర్మ, ఝాన్సీ, తార, గోలిమహేందర్శ్య శాంక్తుంగపల్లి కుమార్, గోపి,మనోజ్, రాకేష్,సాయి, శ్రీనాథ్,బబ్లూ, రాహుల్,నవనీత, స్రవంతి, ప్రియాంక ,స్వరూప, జయ తదితరులు అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ 54వ జన్మ దిన వేడుక

**టి మీడియా, జులై 11 ,ఆత్మకూరు:**



అమరచింత మండల శాఖ ఆధ్వర్యంలో అమరచింత మండల పరిధిలో రూరల్ కిష్టంపల్లి %==% సెంటర్ నందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 54 వ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ అమరచింత మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టం పల్లి గ్రామం సెంటర్ నందు కేక్ కట్ చేసి కార్యకర్తల తరఫున బండి సంజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, మల్లారెడ్డి,పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అమరచింత మండలం బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్, బీమ్సేన్, భరతసింహారెడ్డి ,ధర్మాపురం శ్రీను , సంబారిసత్యనారాయణ ,కార్యదర్శులు పశుల సురేందర్ రెడ్డి, కృష్ణా నాయక్, మన్నీప్ రెడ్డి , ఇంచార్జ్ కొంగరీ కృష్ణమూర్తి భీమ్ రెడ్డి స్వాగత్ ,నాగి రెడ్డి ,వీరన్న గౌడ్ ,భవన్ల వేణు , బూత్ అధ్యక్షులు చుక్క నరేష్ ,శ్రీకాంత్ , సీనియర్ నాయకులు వెంకట రాములు నరసింహ, రఘు అంజి అరవింద్ పవన్ శరత్ తదితరులుపాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారికి నోటీసులు జారీ చేసిన జాతీయ ఎస్టీ కమిషన్

**టీ మీడియా, జులై 11, వనపర్తి బ్యూరో :**



గత 20 రోజుల క్రితం వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారులపై జరిగిన అన్యాయాలపై బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ఢిల్లీ లో జాతీయ ఎస్టీ కమిషన్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్, వనపర్తి జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారికి నోటీసులు జారీ చేసింది.ఈ నోటీసులో, ఫారెస్ట్ భూముల విషయంలో జరిగిన అన్యాయాలు, దుర్వినియోగాలు, గిరిజన హక్కుల ఉల్లంఘనలపై సమగ్రంగా వివరణ ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. సంబంధిత అధికారులు 30 రోజులలోగా తగిన వివరణ ఇవ్వాలి అని స్పష్టం చేసింది.



## రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

- సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**టీ మీడియా,జులై 11,బెల్లంపల్లి :**

రజక వృత్తిదారుల సంఘం సమావేశం బెల్లంపల్లి తాపీ మేస్త్రీ భవనంలో శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య,మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగేపు హనుమంతు,రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కే చందర్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు పారుపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు,లింగామూర్తి, తదితరులు మాట్లాడారు.అనంతరం బెల్లంపల్లి పట్టణ కమిటీ ఏర్పాటు అయింది.పట్టణ అధ్యక్షుడిగా తొటపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి వి.రవి,ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి శివసాగర్, శైలజ,తిరుపతమ్మ కోశాధికారిగా లింగంపల్లి లావణ్య,సహాయ కార్యదర్శి కాలువ కనకమ్మ,ఆర్గనైజర్ కొత్తపల్లి రమణ,మరో 8 మంది కమిటీ సభ్యులు ఎనుకున్నారు.

# తాజా అంచనాలతో

- పునరావాస ప్యాకేజీ చెల్లించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు




**టీ.మీడియా,జూలై11,చింతూరు:**

సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం మండలంలోని ఎర్రంపేట గ్రామంలో శుక్రవారం మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం పార్టీ జెండాను నాయకులు మేకల నాగేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడినారు. పివిటిజిల ఆవాసాల పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పోలవరం నిర్వాసితులకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులకు నివాసాలు ఖాళీ చేయించే నాటికి కటాఫ్ డేట్ లేకుండా ఆర్ అండ్ ఆర్ మరియు ప్యాకేజీ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో పివిటిజి ల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని రహదారులు మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు ఏజెన్సీకి కేటాయించకుండా అభివృద్ధి నిరోధకలుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్లు డ్రైన్లు వీధిలైట్లు త్రాగునీరు వంటి సదుపాయాలు ఇంకా వాటి లేమి కనిపిస్తుందని. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు ఎందుకు కేటాయించటలేదు సమాధానం చెప్పాలన్నారు. ప్రతి సంవత్సరం గిరిజన అభివృద్ధికి కేటాయించే నిధులు ప్రభుత్వం ఆయా సమస్యగా ప్రాంతాల్లో వినియోగించి సమస్యలు పరిష్కరించాల్సి ఉందని అలా చేయకుండా సమస్యలను గాలీ కి వదిలేశారని అన్నారు. పోలవరం నిర్వాసితులకు సరైన పునరావాసం కల్పించే దాంట్లో సర్వే చేసే దాంట్లో తీవ్ర జాప్యం కనిపిస్తుందని జులై ఆగస్టు నెలలో వస్తున్నాయంటేనే ముంపు మండలాల్లో ప్రజలు వణికిపోతున్నారని వరదల ధాటికి నిర్వాసితులు కాక వికలామైపోయి చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చీలిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఒక్కటే ముంపు మండలాల కాంటూరు మునిగే ప్రాంతమంతా ఒకే కాంటూరులోకి పరిగణలో తీసుకొని పరిహార పునరావాసం కల్పించే దాంట్లో వేగవంతం చేయాలని పునరావాస కాలనీలో ఇప్పటికే నిర్మించిన కాలనీలో త్రాగునీరు రోడ్లు డ్రైను వంటి సమస్యలు నెలకొన్నాయని అటువంటివి తక్షణమే పరిష్కారం చేయాలని పునరావాస కాలనీలో ప్రజలకు కావలసిన అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే వారిని తరలించాలన్నారు. స్ట్రక్చర్ వేల్యూ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుందని నాలుగు మండలాల్లో ఇష్టం ను సారంగా ఇంటి విలువను అంచనా వేసి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని న్యాయపరంగా ఖచ్చితమైన ఇంటి విలువలను తీసుకోవడంలో అధికారులు విఫలమైనారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలవరం అధికారులు ఈ ప్రాంతాన్ని త్యాగం చేసి పునరావాసాలకు తరలి వెళ్తున్న ముంపు ప్రజానీకంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి న్యాయమైన పునరావాసం పరిహారం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి లోకనాథం, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాణిశ్రీ, మర్లపాటి నాగేశ్వరరావు, వీఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సేసం సురేష్, సర్పంచ్ కారం బుచ్చమ్మ మండల కార్యవర్గ సభ్యులు సత్తిబాబు ప్రతి పిఎన్ఎమ్ కళాకారులు ఐవి, సుబ్బారావు పాల్గొన్నారు.




# కొనసాగుతున్న జర్నలిస్టుల దీక్ష

- స్పందించని అధికార యంత్రాంగం

**టీ మీడియా, జులై 11, వనపర్తి బ్యూరో :**

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జర్నలిస్టులు టీ డబ్ల్యూ జె ఎఫ్ సంఘం నాయకులు న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికీ 17వ రోజుకు చేరుకున్నాయి. అయినా కూడా ప్రభుత్వ యంత్రాంగంలో స్పందన రాలేదు జర్నలిస్టులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వ యంత్రాంగం అవలంబిస్తున్న మొండి వైఖరిని ఎండ కట్టారు. టీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు తాటికొండ కృష్ణ రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్అవలంబిస్తున్న జర్నలిస్టు వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. జర్నలిస్టులు గొంత్యమ కోరికలు కోరలేదని న్యాయంగా ఇవ్వవలసిన అటువంటి ఇళ్ల స్థలాలు ఇతర కోరికలను అడుగుతున్నామని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ స్పందించి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# క్రైమ్ స్పాట్లుగా కల్లు కాంపౌండ్లు

- ఒంటరి మహిళలే టార్గెట్.. పాప కిడ్నాప్..

**టి మీడియా, జులై 11, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలోని కల్లు కాంపౌండ్లు క్రైమ్ స్పాట్లుగా మారుతున్నాయి. ముఖ్యంగా కల్లు కాంపౌండ్లకు వచ్చే మహిళలే టార్గెట్‌గా నేరాలు జరుగుతున్నాయి. కల్లు దుకాణాల వద్ద మహిళల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ వారిని ఏదో విధంగా ట్రాప్ చేసి దుండగులు నేరాలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలను సాటి మహిళలే ట్రాప్ చేసి నేరాలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తుంది. కొన్నేళ్ల క్రితం కల్లు దుకాణాలనే అడ్డగా చేసుకొని అక్కడికి వచ్చిన మహిళలను ట్రాప్ చేసి.. హత్యాచారం చేసిన ఘటన గతంలో మహబూబ్ నగర్ జిల్లాలో సంచలన రేపింది. 2019లో ఒకరు కాదు ఇద్దరు కాదు ఏడుగురు మహిళలను ఇదే విధంగా ట్రాప్ చేసి అత్యాచారం చేసి హత్యలకు పాల్పడ్డ వ్యక్తిని నాగర్ కర్నూల్ పోలీసులు అరెస్టు చేశారు.ఇక 2021 లోను హైదరాబాద్ యూసఫ్ గూడలో ఉన్న కల్లు దుకాణానికి వచ్చిన వెంకటమ్మను ఓ వ్యక్తి హత్య చేశాడు. నిందితుడు వెంకటమ్మను ఆమె ఒంటి మీద ఉన్న వెండి ఆభరణాల కోసమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ఈ ఘాతుకానికి పాల్పడ్డ రాములు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఇదే యూసఫ్ గూడ రహమత్ నగర్ కల్లు కాంపౌండ్‌లో కల్లు తాగేందుకు వచ్చిన ఒక మహిళను ఇద్దరు వ్యక్తులు అపహరించి ఆమె కాళ్ళకు ఉన్న వెండి కడియాలు తీసుకొని ఆమెను దారుణంగా హతమార్చారు. కొన్ని నెలల క్రితం షాద్ నగర్‌లోనూ అచ్చం ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. కల్లు దుకాణానికి వచ్చిన గంగమ్మ అనే మహిళకు ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి శివారు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ కలిసి మద్యం సేవించిన తర్వాత గంగమ్మ మత్తులోకి జారుకోగా.. ఆమె ఒంటిమీద ఉన్న నగలు దోచుకునేందుకు హీర్యా ప్రయత్నించాడు. మెలుకువలోకి వచ్చిన గంగమ్మ ప్రతిఘటించడంతో పక్కనే ఉన్న బండరాయితో కొట్టి చంపేశాడు. ఆమె కాలికి ఉన్న మెట్టెలు తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు.తాజాగా శంషాబాద్ వద్ద కల్లు కాంపౌండ్‌కు ఓ మహిళ తనతో పాటు తన కూతురుతో వచ్చింది. అదే కల్లు కాంపౌండ్‌కు వచ్చిన మరో మహిళ తల్లిని మాటల్లో పెట్టి కూతురిని కిడ్నాప్ చేసింది. ఆరేళ్ల పాపను తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో సైతం రికార్డయ్యాయి. కొద్ది గంటల క్రితమే ఈ కేసును పోలీసులు చేధించారు. వికారాబాద్ పరిసరాల్లో పోలీసులు చిన్నారిని క్షేమంగా గుర్తించి వారి తల్లికి అప్పగించారు. కిడ్నాప్‌కు యత్నించిన మహిళను శంషాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సాధారణంగా మహిళలు కల్లు దుకాణాలకు వెళ్లే పరిస్థితులు చాలా తక్కువగా ఉంటాయి. నిత్యం కల్లు తాగటం అలవాటు ఉన్నవారు మాత్రమే కల్లు కాంపౌండ్లకు వెళ్తారు. అయితే అక్కడికి వచ్చే మహిళలను టార్గెట్ చేసి కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా కల్లు దుకాణాలకు వచ్చే మహిళల ఒంటిమీద ఉండే బంగారం, వెండి ఆభరణాల మీదనే వారి ఫోకస్ ఉంటుంది.. అప్పటికే మత్తులోకి వెళ్లిన మహిళలను ఏదో ఒక మాయ చేసి శివారు ప్రాంతాలకు తీసుకెళ్లి నగలను దోచుకుని మహళలను హత్యలు చేస్తున్నారు.

# పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,జూలై 11, పెద్దపల్లిబ్యూరో :**




పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్నికాపాడుకోవచ్చని,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని,మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అన్నారు.పెద్దపల్లి పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్,అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని, వాటికి తప్పనిసరిగా ట్రీ గార్డ్ వంటివి ఏర్పాటు చేయాలని,రెగ్యులర్ వాటరింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ...మొక్కలను కాపాడటం మనందరి బాధ్యతగా ప్రజలు ముందుకు రావాలని, మన పనిగా భావించి మొక్కలను పెంచాలని,అప్పుడే గ్రీనరీ పెరుగుతుందని మొక్కలు నాటడంతో పాటు ఎన్ని బతుకుతున్నాయి అనేది కీలకమని అన్నారు.ప్రస్తుతం నాటుతున్న 550 మొక్కలు వచ్చే సంవత్సరం నిర్వహించే వన మహోత్సవం నాటికి కూడా బతకాలని అన్నారు.ఐ.టీ.ఐ లో వాకర్స్ ఎక్కువగా ఉన్నారని, వీరి సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను కోరారు.10 లక్షల నిధులు మంజూరు చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.పెద్దపెల్లి జిల్లా హెడ్ క్వార్టర్ లో నూతనంగా జరిగిన రొడ్డు నిర్మాణాల వెంబడి మొక్కలు నాటాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,జిల్లా అటవీ అధికారి శివయ్య,ఆర్టీవో రంగారావు,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,తహసిల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# సంస్మరణ సభకు హాజరైన ఖని మెజీషియన్లు

**టీ మీడియా,జూలై 11, గోదావరిఖని :**



దివంగతులైన ప్రముఖ ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ సంస్మరణ సభను,శుక్రవారం హైదరాబాద్ సత్యసాయి నిగమాగమంలో పట్టాభి జీవితోత్సవం పేరిట నిర్వహించగా, ఖని మెజీషియన్లు మేజిక్ రాజా, హరిహాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇంద్రజాలవ్యాప్తికి ఆయనచేసిన కృషినిగుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు, ప్రజలకు మానసిక సమస్యలు తొలగించి మనో స్థైర్యాన్ని కలిగించారన్నారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్,వరంగల్ జిల్లాలకు చెందిన మెజీషియన్లు మల్లేశం, యతిరాజ్,ఎంఏ కరీం, పూర్ణ చందర్,బాంబుల శీను,తదితరులు పాల్గొన్నారు.

# సిగాచీ పేలుడు నింపిన విషాదం

- మేనల్లుళ్ల కోసం ఆశగా ఎదురుచూసింది
- ఇక రారని తెలిసి ఆమె గుండె ఆగింది

**టి మీడియా, జులై 11, హైదరాబాద్ బ్యూరో::**

సిగాచీ దుర్ఘటనలో తన ఇద్దరు మేనల్లుళ్ల ఆచూకీ కోసం ఎదురు చూస్తూ, వారి మేనత్త గుండె ఆగిపోయింది. ఇటీవల పాశమైలారం పేలుడు ప్రమాదంలో ఇప్పటికీ 8 మంది కార్మికుల ఆచూకీ లభ్యం కాలేదు. వారిలో ఉత్తరప్రదేశ్?కు చెందిన అన్నదమ్ములు అఖిలేశ్?? నిషాంత్?(38), విజయ్ ?కుమార్? నిషాంత్ (30) సిగాచీ పరిశ్రమలో పని చేస్తున్నారు. వారిద్దరి ఆచూకీ లభిస్తుందని స్వగ్రామంలో ఉన్న కుటుంబసభ్యులు నిరీక్షిస్తున్నారు. ఈ ప్రమాదం సమయంలో వారు బయటకు వచ్చి, ఉంటే ప్రాణాలతో ఉండే అవకాశం ఉందని ఎదురు చూశారు.

**తక్షణ సాయం రూ.15 లక్షలు**

ఈ నేపథ్యంలో సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో ఆచూకీ లభించని 8 మంది కార్మికుల ఆచూకీ తెలియలేదని, వారికి తక్షణ సాయం కింద రూ.15 లక్షల చెక్కుల పంపిణీ అందజేస్తున్నామని అధికారులు ప్రకటించారు. దీంతో వీరంటే ఎంతో అమితంగా ఇష్టపడే మేనత్త ధీర బుధవారం ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచారు. దీంతో ఆ అన్నదమ్ముల ఆచూకీ కోసం పాశమైలారం వచ్చిన వారంతా, ఆమె అంత్యక్రియల కోసం గురువారం ఇక్కడి నుంచి బయల్దేరారు. ఈ పది రోజుల రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుండగా, ఆచూకీ లభించని కార్మికులు మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన పరిహారంలో భాగంగా తక్షణ సహాయం కింద ఒక్కో బాధిత కుటుంబానికి రూ.15 లక్షలు చొప్పున చెక్కులను సంగారెడ్డి అదనపు కలెక్టర్? చంద్రశేఖర్? ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రవాణాభత్యంగా రూ.10 వేలు అందజేశారు.

**67 శరీర భాగాల ఫలితాలు వెల్లడి**

3 నెలల అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన తర్వాత మిగిలిన పరిహారం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ ఆసుపత్రుల్లో 14 మంది క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు 70 శరీర భాగాలను గుర్తించి డీఎన్?ఏ పరీక్షలకు పంపించారు. దానిలో 67 ఫలితాలు వెల్లడించారు. మరో 3 శరీర భాగాలను బుధవారం గుర్తించి డీఎన్?ఏ పరీక్షలకు పంపించారు.





**సిగాచీ పేలుడుకి కారణం ఇదేనా?**

హైదరాబాద్? నగర శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో జూన్? 30న ఘోర పారిశ్రామిక ప్రమాదం జరిగింది. పేలుడు సమయంలో ఒకేసారి 700 నుంచి 800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో ఇంతటి భారీ నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. దీనికి ముఖ్య కారణం బ్లో ఎయిర్? హ్యాండ్లర్?ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యమేనని తేల్చారు. దుమ్ము పేరుకు పోయి, డ్రయ్యర్?లో ఉష్ణోగ్రతలు అదుపులోకి తీసుకోకపోవడంతో పేలుడుకు దారి తీసి ఉంటుందని అంచనా వేశారు.

# ప్రభుత్వం ఎంత చెబితే అంతే

- ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్

**టి మీడియా, జులై 11, హైదరాబాద్ బ్యూరో:**




ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయా కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్?ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్?ఆర్?సీ) నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆరు వారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పింది.ఇంజినీరింగ్? కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా ఓ తంతు నడుస్తోందంటూ టీఏఎఫ్?ఆర్?సీ తీరుపై గురువారం విచారణ సందర్భంగా హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏటా కాలేజీలు ఫీజుల పెంపునకు ప్రతిపాదనలు చేయడం, కౌన్సెలింగ్? పూర్తయి అడ్మిషన్?లు చేపట్టేదాకా దానిపై టీఏఎఫ్?ఆర్?సీ సిఫారసులు చేయకపోవడం, కాలేజీలు కోర్టును ఆశ్రయించడం అన్నది ప్రతి ఏటా కొనసాగుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఇంజినీరింగ్? కాలేజీల్లో గత బ్లాక్? పీరియడ్? ఫీజులే ఈ విద్యాసంవత్సరానికి వర్తిస్తాయంటూ జారీ చేసిన జీవో 26ను సవాల్ చేస్తూ గురునానక్?, గోకరాజు రంగరాజు కాలేజీలతో పాటు సుమారు 11 కళాశాలలు గురువారం లంచ్? మోషన్? పిటిషన్?ను దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్? కె.లక్ష్మణ్? విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి, పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని అన్నారు. డిసెంబరులో ప్రతిపాదనలు వస్తే జూన్? వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. 15 మంది సభ్యులదాకా ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఏఎఫ్?ఆర్?సీపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సెలింగ్? పూర్తయ్యాక పిటిషన్?లు వేయడం ఏంటని కాలేజీలను ప్రశ్నించారు.

**కళాశాలల తరఫున వాదనలు :**

కళాశాలల తరఫున సీనియర్? న్యాయవాది అవినాశ్? దేశాయ్? వాదనలు వినిపిస్తూ, గత డిసెంబరులో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. మార్చిలో కమిటీ సమావేశమైందని తెలిపారు. అందులో తమ ప్రతిపాదనలు ఆమోదించిందని, దీనికి రిజిస్టర్?లో నమోదు చేసిన వివరాలే నిదర్శనమని పేర్కొన్నారు.

**టీఏఎఫ్ఆర్సీ తరఫున వాదనలు**

టీఏఎఫ్?ఆర్?సీ తరఫు సీనియర్? న్యాయవాది పి. శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు 5000 పేజీలతో ప్రతిపాదనలు సమర్పించాయని వివరించారు. వీటిని పరిశీలించడానికి సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత బ్లాక్? పీరియడ్?లో వసూలు చేసిన మొత్తాన్నే ఈ ఏడాదికి సిఫారసు చేసిందని తెలిపారు.

**ప్రభుత్వం తరఫున వాదనలు**

ప్రభుత్వం తరఫున రాహుల్?రెడ్డి వాదనలు వినిపిస్తూ, కాలేజీల్లో కొన్ని గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం పెంపు అడుగుతున్నాయని అన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫీజులు పెంచుకోవడానికి టీఏఎఫ్?ఆర్?సీకి తప్పుడు లెక్కలు అందించిన ఇంజినీరింగ్? కళాశాలలపై కేసులు పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. విద్యా వ్యాపారాన్ని నియంత్రించాలని, పాత ఫీజులతోనే కౌన్సెలింగ్? ప్రారంభించాలని చెప్పారు.

# ఫుట్ బాల్ పోటీల్లో విజేతగా

- నిజాంబాద్ జిల్లా జట్టు

**టీ మీడియా, జులై 11, రామకృష్ణాపూర్:**



రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ 11వ ఫుడ్ బాల్ పోటీలు మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం ఘనంగా ముగిశాయి.నిజామాబాద్ జిల్లా జట్టు విజేతగా కప్పును కైవసం చేసుకోగా ఖమ్మం జిల్లా జట్టు రెండవ స్థానంలో నిలిచింది,ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్,పుర కమిషనర్ రాజు, ఆర్కెపి ఎస్సై రాజశేఖర్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.అలాగే క్రీడలతో దేహ ధారుఢ్యం పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఏఐటీయూసీ నాయకులు, పిఈటి లు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

- 3 గేట్లు ఎత్తి నీటి విడుదల
- 81,195 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల

**టి మీడియా, జులై 11,శ్రీశైలం :**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి లక్షా 75 వేల 233 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81 వేల 195 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఔట్‌ఫ్లో లక్షా 70 వేల 347 క్యూసెక్కులుగా ఉంది.పోతిరెడ్డిపాడు నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32 వేల 237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 203.4 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్నారు.

**శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద - గేట్లు ఎత్తేందుకు అధికారుల సన్నాహాలు**

గువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. స్పిల్ వే వద్ద నీటిమట్టం ఎగువన 29.300 మీటర్లు ఉండగా దిగువన 20 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 3,72,732 క్యూసెక్కుల వరద నీటిని స్పిల్ వే ఛానల్ ద్వారా తిరిగి గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు.మరోవైపు పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా గురువారం 7,700 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడికాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గతవారం రోజులుగా పట్టిసీమ పంపుల నుంచి కుడికాలువలోకి 2.1 టీఎంసీలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

**గోదావరికి వరద**

మరోవైపు గోదావరికి వరద పెద్ద ఎత్తున వచ్చి చేరుతోంది. మహారాష్ట్రలోని నాసిక్ పరిసరాల్లో కురిసిన వర్షాలకు నీరంతా దిగువకు రావడంతో వరద ప్రవాహం గణనీయంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 7 గంటలకు భద్రాచలం వద్ద 25.07 అడుగులకు నీటిమట్టం చేరింది. బుధవారం సాయంత్రం 19 అడుగులు ఉన్న వరద 24 గంటల్లో 6 అడుగుల మేర పెరిగింది.



# రజక సంఘం కమిటీ ఎంపిక

**టీ మీడియా, జులై 11, బ్యూరో :**

వనపర్తి వనపర్తి జిల్లా రజక యూత్ ప్రధాన కార్యదర్శిగా వజ్రాల రమేష్ ఎంపిక అయ్యారు. శుక్రవారం వనపర్తి జిల్లా రజక సంఘం పెద్దలు ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ ఎంపికలను నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లా యూత్ రజక ప్రధాన కార్యదర్శిగా ప్రజల రమేష్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా రజక సంఘం పెద్దలు వెంకట రాములు, కొండన్న, కొత్తకోట లక్ష్మయ్య, తేనేటి ఆంజనేయులు, జిల్లా రజక అధ్యక్షులు బండలయ్య, ప్రధాన కార్యదర్శి సలేష్, వనపర్తి టౌన్ రజక అధ్యక్షులు పేట శేఖర్, ఉపాధ్యక్షులు బాలరాజు,రమేష్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.